ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 19.04.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మో ది వివిధ సందర్భాలలో చేసిన ప్రసంగాల సంకలనం అయిన "సంస్కృతి కా పాంచవ అధ్యాయ్ " అనే పుస్తకాన్ని నిన్న న్యూఢిల్లీలో ఆవిష్కరించారు.
2. సమ్మిళిత, సమానమైన, స్థిరమైన వ్యవసాయా నికి మన దేశం కట్టుబడి ఉందని 15వ బ్రిక్స్ వ్యవసాయ మంత్రుల సమావేశంలో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు.
3. జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ( JEE) మెయిన్ సెషన్ - 2 ఫలితాలను ఈరోజు ప్రకటిస్తారు.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ జట్టు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును 5 వికెట్ల తేడాతో ఓడించింది.

## REV. PM'S SPEECHES-BOOK LAUNCH

ప్రధానమంత్రి నరేంద్ర మో ది వివిధ సందర్భాలలో చేసిన ప్రసంగాల సంకలనం అయిన "సంస్కృతి కా పాంచవ అధ్యాయ్ " అనే పుస్తకాన్ని నిన్న న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. జునా అఖారా అధిపతి ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అవధేశానంద గిరి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ... దేశ సంస్కృతి , సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు , సాంస్కృతిక

వారసత్వాన్ని పరిరక్షించడంలో ప్రధానమంత్రి మోడీ కృషిని ప్రశంసించారు. ఈ పుస్తకం ప్రధానమంత్రి ప్రసంగాల కీలకమైన సారాంశాలను గుర్తుచేసుకుంటూ , నరేంద్రమోదీకి సంస్కృతిక పరిరక్షణ పట్ల గల నిబద్ధతను తెలియజేస్తుందని హరివంశ్ చెప్పారు.

బైట్-హరివంశ్

NSD

**BRICS-AGRI MINISTERS MEET**

సమ్మిళిత, సమానమైన, స్థిరమైన వ్యవసాయా నికి మన దేశం కట్టుబడి ఉందని 15వ బ్రిక్స్ వ్యవసాయ మంత్రుల సమావేశంలో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. నిన్న బ్రెజిల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... చిన్న, సన్నకారు రైతులను రక్షించి, వారికి సాధికారత కల్పించకపోతే ప్రపంచ ఆహార భద్రతా లక్ష్యాలు నెరవేరవని అన్నారు. భారతదేశంలో మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా సాధికారులను చేయడం లక్ష్యంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ వ్యవసాయ వ్యూహాలలో చిన్న , సన్నకారు రైతుల సంక్షేమం కేంద్రంగా ఉం డాల్సిన అవసరం ఉందని కూడా చౌహాన్ నొక్కిచెప్పారు. ప్రపంచంలోని 510 మిలియన్ల చిన్నకారు రైతులు ప్రపంచ ఆహార వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నారని, వాతావరణ మార్పు , ధరల అస్థిరత , వనరుల కొరత నేపథ్యంలో వారు అత్యంత దుర్భ ర పరిస్థితులలో ఉన్నారని చౌహాన్ తెలిపారు . బ్రిక్స్ వ్యవసాయ మంత్రులు ఈ సమావేశంలో భూమి క్షీణత ను అరికట్టడం , భూమి ఏడారిగా మారకుండా నిరోధించడం, భూసార పరిరక్షణ కోసం బ్రిక్స్ భూ సార పునరుద్ధరణ భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రిక్స్ దేశాలు సమిష్టిగా ప్రపంచ వ్యవసాయ-ఆహార వ్యవస్థను సరిసమానంగా, సమిష్టిగా, వినూత్నంగా , స్థిరంగా మార్చాలనే తమ సంకల్పాన్ని ఒక ఉమ్మడి ప్రకటనలో పునరుద్ఘాటించాయి. కాగా, వచ్చే నెల 1 నుండి ప్రారంభమయ్యే ప్రపంచ ఆడియో-విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌లో , సెప్టెంబర్ 2025లో జరగనున్న వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సులో పాల్గొవాల్సిందిగా బ్రిక్స్ దేశాలను చౌహాన్ ఆహ్వానించారు.

NSD

## CHHATTISGARH MAOIST

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో నిన్న 33 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ మావోయిస్టులపై మొత్తం 49 లక్షల రూపాయల రివార్డు ఉంది. లొంగిపోయిన నక్సలైట్లలో 11 మంది సుక్మా జిల్లాలోని బడే సెట్టి గ్రామ పంచాయతీలో చురుకుగా నక్సల్ కార్యకలాపాలను చురుకుగా నిర్వహిస్తున్నారు . ఈ నక్సలైట్ల లొంగుబాటుతో , బస్తర్ డివిజన్‌లోని మొదటి నక్సల్ రహిత గ్రామ పంచాయతీగా బడే సెట్టిని అధికారికంగా ప్రకటించారు. మావోయిస్టులు పోలీసు, CRPF సీనియర్ అధికారుల ముందు లొంగిపోయారు. రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానం కింద వారందరికీ ఒక్కొక్కరికి 50 వేల రూపాయల ప్రోత్సాహక మొత్తాన్ని అందించారు. అదనంగా, వారికి ఇతర సౌకర్యాలు కూడా అందించనున్నారు.

NSD

## BIHAR PRASAR BHARATI CHAIRMAN

ఆకాశవాణి, దూరదర్శన్ లు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ కధాంశం కంటెంట్ ను, ప్రసార సాంకేతికతలపై నిరంతరం ఆధునీకరించుకుంటున్నాయని ప్రసార భారతి చైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ అన్నారు. పాట్నాలో ఆయన ఆకాశవాణి న్యూస్‌తో మాట్లాడుతూ, ఈ రెండు ప్రజా సేవా ప్రసార సంస్థలు ఆధునిక సాంకేతికత , మెరుగుదలను అవలంబిస్తున్నాయని అన్నారు.

S/B నవనీత్ కుమార్ సెహగల్

ప్రసార భారతి వేవ్స్ OTT ప్లాట్‌ఫామ్ తన వైవిధ్యమైన కధాంశాలతో అన్ని వర్గాల ప్రేక్షకులలో ప్రజాదరణ పొందుతోందని సెహగల్ అన్నారు. ప్రపంచ దృశ్య, శ్రవణ వినోద శిఖరాగ్ర సదస్సు (వేవ్స్) సందర్భంగా దేశంలో కధాంశ సృష్టి ని, అనుబంధ సృజనాత్మకత రంగాన్ని అధికారికంగా ఆచరణలోకి తీసుకురావడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవడాన్ని సెహగల్ ప్రశంసించారు.

S/B నవనీత్ కుమార్ సెహగల్ 03

అంతకుముందు,  ప్రసార భారతి చైర్మన్ పాట్నాలోని ఆకాశవాణి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, వార్తలు, కార్యక్రమాలు, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.

NSD

BREAK

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరి న్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**JEE MAIN RESULT**

జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ( JEE) మెయిన్ సెషన్ II ఫలితాలను ఈరోజు ప్రకటిస్తారు. ఫలితాలు JEE మెయిన్ వెబ్‌సైట్ - JEEMAIN.NTA.NIC.IN లో అందుబాటులో ఉంటాయని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఒక ప్రకటనలో తెలిపింది. JEE మెయిన్ 2025 ఫలితాన్ని కట్-ఆఫ్‌తో పాటు ప్రకటి స్తారు.  JEE  మెయిన్ ఏప్రిల్ సెషన్ ను ఏప్రిల్ 2 నుంచి 9 మధ్య NTA నిర్వహించింది. ప్రతిష్టాత్మక IITలలో ప్రవేశాలకు అర్హత సాధించేందుకు JEE మెయిన్ 2025 రెండు సెషన్‌లలో అభ్యర్థుల పనితీరు ఆధారంగా టాప్ 2.5 లక్షల మంది అభ్యర్థులు మాత్రమే JEE అడ్వాన్స్‌డ్ పరీక్షకు హాజరు కాగలుగుతారు.

NSD

కేరళ గుడ్ ఫ్రైడే

యేసుక్రీస్తు సిలువ మరణం పొందిన గుడ్ ఫ్రైడే ను క్రైస్తవులు నిన్న దేశ వ్యాప్తంగా పాటించారు. ఈ సందర్భంగా కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, గోవా, తదితర రాష్ట్రాల్లో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సిలువ మరణ దృశ్యాలను ప్రదర్శించారు.

NSD

**CRICKET-IPL**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ను 5 వికెట్ల తేడాతో ఓడించింది. వర్షం కారణంగా మ్యాచ్ ను 14 ఓవర్ల కు కుదించారు. కాగా, ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగళూరు జట్టు నిర్ణీత 14 ఓవర్లలో 9 వికెట్లకు 95 పరుగులు చేసింది . పంజాబ్ జట్టు 96 పరుగుల విజయ లక్ష్యాన్ని ఇంకా 11 బంతులు మిగిలి ఉండగానే చేరుకుంది. టిమ్ డేవిడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు.

కాగా, ఈరోజు రెండు ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతాయి. మధ్యాహ్నం 3:30 గంటలకు అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు, ఢిల్లీ క్యాపిటల్‌స్ తోనూ, రాత్రి 7:30 గంటలకు జైపూర్‌లో లక్నో సూపర్ జెయింట్‌స్‌జట్టుతో రాజస్థాన్ రాయల్స్ ఆడతాయి.
NSD

**IMD-WEATHER**

నిన్న సాయంత్రం ఢిల్లీలో దుమ్ము , ధూళీతో తీవ్ర గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిశాయి . దీంతో వాతావరణంలో ఉష్ణోగ్రత తగ్గింది. రాబోయే 24 గంటల్లో ఢిల్లీలో ఈ వాతావరణం కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ సూచించింది. జమ్మూ-కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్ , ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్ , సిక్కిం, అస్సాం, మేఘాలయలలో కూడా ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయ ని IMD తెలిపింది. రాజస్థాన్‌లో వేడిగాలులు వీచే అవకాశం ఉంది . మధ్య మహారాష్ట్ర , మరాఠ్వాడాలో వేడి , తేమతో కూడిన వాతావరణం ఉంటుందని , ఉత్తరప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్‌లో అక్కడక్కడా దుమ్ము తుఫానులు సంభవించవచ్చని వాతావరణ శాఖ సూచించింది.
NSD

ఎండ్

ఆకాశవాణి  జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి   రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**18.04.2025**

**REV. PM'S SPEECHES-BOOK LAUNCH**

A book titled Sanskriti Ka Panchva Adhyay, which is a compilation of speeches delivered by Prime Minister Narendra Modi on various occasions, was launched in New Delhi today. The head of the Juna Akhara, Acharya Mahamandaleshwar Swami Avdheshanand Giri, launched the book. Presiding over the event, Deputy Chairman of the Rajya Sabha, Harivansh, lauded Prime Minister Modi's efforts in preserving the country's culture, traditions, spiritual values, and cultural heritage. Recalling key excerpts from the Prime Minister's speeches, he noted that the book serves as a curated collection that reflects Mr. Modi's commitment to cultural preservation and his vision for upholding India's timeless traditions.

**[Byte-Harivansh (In Mail)]**

**On the occasion, Swami Avdheshanand Giri Maharaj remarked that since 2014 innovation has been witnessed in every direction across the country and a transformation in the atmosphere is evident. He lauded Prime Minister's cultural contributions and said that people now discuss cultural subjects with greater depth and pride. He added that India's cultural environment has transformed since 2014.**

**<><>PALLAVI/2215 HRS**

**MK MP-I**

**19.04.2025**

**BRICS-AGRI MINISTERS MEET**

India reaffirmed its commitment to inclusive, equitable, and sustainable agriculture at the 15th meeting of BRICS Agriculture Ministers. Speaking at the meeting held in Brazil yesterday, Union Agriculture Minister Shivraj Singh Chouhan said global food security goals would remain unfulfilled unless small farmers are protected and empowered. He underscored that for India, empowering women socially, economically and

politically is a mission. Mr Chouhan also emphasized the need to place the welfare of small and marginal farmers at the centre of global agricultural strategies. He highlighted that agriculture, for India, is not merely an economic activity, but a source of livelihood, food, and dignity for millions of families. He said that the world's 510 million smallholder farmers are the backbone of the global food system and are also the most vulnerable in the face of climate change, price volatility, and resource scarcity.

The meeting underlined the need to make agricultural trade fair, control global price volatility, and ensure remunerative prices for small farmers.

During the meeting, BRICS Agriculture Ministers launched the BRICS Land Restoration Partnership to address land degradation, desertification, and the loss of soil fertility.

In the Joint Declaration, BRICS nations collectively reiterated their resolve to make the global agri-food system fair, inclusive, innovative, and sustainable.

Meanwhile, Mr. Chouhan also invited BRICS nations to participate in the World Audio-Visual Entertainment Summit beginning May 1 this year and the World Food India to be held in September 2025.

**<><>PALLAVI/0625HRS**

**GAURAV : MADHVI EP-I**

**18.04.2025**

**CHHATTISGARH MAOIST**

Thirty-three Maoists surrendered today in Sukma district of Chhattisgarh. A total reward of 49 lakh rupees had been announced on these Maoists. Of the Naxalites who surrendered today, 11 were active in Gram Panchayat Bade Setty in Sukma district. With their surrender, Bade Setty has been officially declared the first Naxal-free gram panchayat of the Bastar division. These Maoists surrendered before senior officers of the Police and CRPF. All of them have been given an incentive amount of fifty thousand rupees each under the rehabilitation policy of the state government. In addition, they will also be provided with other facilities.

**VIKALP SHUKLA/CHHATTISGARH/M,AIL/1958 HRS**

**18.04.2025**

**BIHAR PRASAR BHARATI CHAIRMAN**

Prasar Bharati Chairman Navneet Kumar Sehgal today said the Akashvani and Doordarshan is continuously boosting its content and

technology of broadcast with changing scenarios.

Talking to Akashvani News Mr. Sehgal said both the public service broadcasters are adopting better technology and enhancement.

**S/B NAVNEET KUMAR SEHGAL**

Mr. Sehgal said the OTT platform of Prasar Bharati WAVES is gaining popularity among all walks of audiences with its variety of content.

**S/B NAVNEET KUMAR SEHGAL 2**

Mr. Sehgal also praised the government initiative to formalize the content creation and associated creativity sector in the country with the World Audio Video Entertainment Summit ( WAVES ).

**S/B NAVNEET KUMAR SEHGAL 03**

Earlier , the Prasar Bharati Chairman held a review meeting with officials of Akashvani, Patna and discussed various issues regarding news, programme and engineering section.

**DHARMENDRA / PATNA /MAIL/1959 HRS**

**MK MP-I**

**19.04.2025**

**JEE MAIN RESULT**

The result of the Joint Entrance Examination (JEE) Main session II of this year will be declared today. The National Testing Agency , in a statement said, the result will be available at the JEE Main website – jeemain.nta.nic.in. It will announce the JEE Main 2025 result along with the cut-off.

The NTA held the April session of JEE Main between April 2 and 9.

JEE Main 2025 is being held in two rounds this year – January and April. If a candidate has appeared in both the sessions, the best of the candidate’s scores in JEE Main will be considered while preparing the final merit list.

Along with the result, NTA is also expected to publish the list of top scorers and the JEE Advanced 2025 cutoff. Only the top 2.5 lakh candidates, based on their performance across both sessions of JEE Main 2025, will be eligible to appear for the JEE Advanced exam — the gateway to admissions in the prestigious IITs.

**mk/NTA/NEWSPAPERS/0459hrs**

**18.04.2025**

**KERALA GOOD FRIDAY WITH V/C**

Good Friday observed in Kerala today, commemorating the crucifixion

of Jesus Christ and his death at Mount Calvary. Special prayers were held in churches across the state to mark the day. Our Kochi Correspondent has filed this report:

**V/C RAJMOHAN**

***"The day was observed as a day of sorrow and penance, with devotees attending special prayers in churches. At various places across the state, priests and members of the laity re-enacted the Way of the Cross -- the 14 stations on Jesus Christ's final journey to Mount Calvary. Church leaders led their congregations in solemn processions, recalling the message of Jesus Christ and his sacrifice for humanity's betterment. At the St. Thomas' Church in Malayattoor near Kochi, believed to be founded by Christ's apostle St Thomas, several hundreds undertook the pilgrimage to the hill shrine, carrying symbolic wooden crosses commemorating the sufferings undergone by Jesus Christ. The Holy Week ends with Easter on Sunday, celebrating the resurrection of Jesus Christ. " Raj Mohan, Akashvani News, Kochi.***

**RAJ MOHAN/ KOCHI/ MAIL/1943 HRS**

**MK MP-II 19.04.2025**

**CRICKET-IPL**

In IPL T20 Cricket, Punjab Kings defeated hosts Royal Challengers Bengaluru by 5 wickets in a rain-marred 14 over match at the M. Chinnaswamy Stadium last night.

Chasing a target of 96 in 14 overs, Punjab reached the score with 11 balls to spare. Put in to bat first Bengaluru had earlier posted 95 for 9, with Tim David scoring an unbeaten 50 off 26 balls. Nehal Wadhera led Punjab’s chase with 33 off 19 balls.

For Punjab, Arshdeep Singh, Marco Jansen, Yuzvendra Chahal, and Harpreet Brar took 2 wickets each. On the other hand Josh Hazlewood claimed 3 wickets for Bengaluru. Tim David was named Player of the Match.

There will be two matches today. Gujarat Titans will face Delhi Capitals in Ahmedabad beginning at 3:30 in the afternoon while, Rajasthan Royals will take on Lucknow Super Giants in Jaipur from 7:30 this evening.

**MAYUR/NET/CB/0548**

**GAURAV EP-I**

**18-04-25**

**IMD-WEATHER**

Delhi experienced a dust storm, lightning, and light rainfall this evening, resulting in a pleasant change in weather and a drop in temperature. The India Meteorological Department -IMD has predicted similar conditions over the national capital during the next 24 hours. According to IMD, Jammu-Kashmir, Ladakh, Himachal Pradesh, Sub-Himalayan West Bengal, Sikkim, Assam and Meghalaya will also witness Heavy rainfall at isolated places tomorrow. Meanwhile, IMD has predicted heat wave conditions in Rajasthan. The weather agency has indicated that Central Maharashtra and Marathwada will face hot and humid weather, while isolated areas in Uttar Pradesh and West Rajasthan may experience dust storms.

**<><>AMAN/2046 HRS**